క్లుప్తంగా

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని గౌరాయపల్లి, కాచారం, సాధువెల్లి, కమతం గూడెం, గ్రామాల్లో బీజేపీ బూత్‌స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, కాదూరి అచ్చయ్య, గుంటిపల్లి సత్యనారాయణ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం



భువనగిరి : మాజీ సైనికులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మేరీ మాత మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు తునికి మురళి, అంజయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిక్క కృష్ణ, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, లావణ్య, లక్ష్మీనారాయణ, వైజయంతి, శేఖర్, చొక్కారెడ్డి, ఉమాశంకర్‌రావు, పట్నం కపిల్, అనిల్, బసవయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్ద కందుకూరు, చిన్నకందుకూరు గ్రామాలకు చెందిన మాజీ సైనికులు కాలే నర్సింహులు, గుంటుక అంజిరెడ్డిలను బుధవారం బీజేపీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు పోశెట్టి, సంతోష్ కుమార్, నారాయణ, నవీన్, స్వామి, మహేష్ పాల్గొన్నారు.

సంతాప సభలు నిర్వహించాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా గద్దర్ సంతాప సభలు నిర్వహించాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ ఆర్ నాగభూషణ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రజా సంస్కృతిక సేనాని గద్దర్ చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ సంఘం జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బొట్టు రామచంద్రయ్య, కావాలి యాదయ్య, రాసాల బాలస్వామి, రాపోలు పవన్ కుమార్, నంగునూరి రాజు, బాలకృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొమరం భీమ్, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదివాసీ సెల్ జిల్లా చైర్మన్ రాంజీ నాయక్, పట్టు నాయక్, నర్సింహ నాయక్, రాజేశ్ నాయక్, పచ్య నాయక్, వెంకటేశ్ నాయక్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పుట్టగూడెం గ్రామంలో బుధవారం ప్రపంచ ఆదివా సీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుల కొమురం భీమ్, సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్, ముడావత్ రవీందర్ నాయక్, మాడోతు విఠల్ నాయక్, బూక్యా శ్రీకాంత్, నవీన్ నాయక్, మన్యానాయక్, చందు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

యాదగిరిగుట్ట రూరల్: ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని కాచారం, సాధువెల్లి, ధర్మారెడ్డి గూడెం, కమటంగూడెం గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, భరత్ గౌడ్ పాల్గొన్నారు.

రుణాలు ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): గీత కార్మికులకు రుణాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో నిర్వహించిన గీత పనివారల సంఘం సభ్యుడు ఎరుకల ముత్తయ్య గౌడ్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, నాయకులు బత్తుల శంకరయ్య, మారుపాక వెంకటేష్, మారుపాక అంజయ్య పాల్గొన్నారు.

రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

మోత్కూరు : దళిత బంధు రాలేదని ఆత్మహత్యకు పాల్పడిన కూరెళ్ల రమేష్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్‌లో ఆత్మహత్యకు పాల్పడిన కూరెళ్ల రమేష్ మృత దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ పల్రెపాటి యుగేంధర్, అవిలుమల్లు, నర్సిరెడ్డి, మహేందర్, వెంకన్న, అంజయ్య ఉన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు గడువు పొడిగించాలి



భువనగిరిటౌన్ : కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుర్కపల్లి : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని కోరుతూ కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తులకు కనీసం 20 రోజుల సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కదువు సోమయ్య, దొనకొండ రాములు, నక్కల ఆదినారాయణ, పోకల యాదగిరి, మాజీ కౌన్సిలర్ తాడూరి నరసింహ, మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ముల్తానిషా, సంతోష్, యాకూబ్ పాషా, శంకర్, భరత్, జహంగీర్, శ్రీధర్, పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్‌కుమార్, జహంగీర్, ఈరపాక నర్సింహ, లక్ష్మీకృష్ణ, హరిప్రసాద్, అమానత్, షరీఫ్, బెండలాల్‌రాజు పాల్గొన్నారు.

భువనగిరి : గృహలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజులే గడువు ఇవ్వడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మండల కాంగ్రెస్ మచ్చ నర్సింహ గౌడ్, నాయకులు శివకుమార్, గుమ్మడెల్లి రమేష్, షానూర్, మల్లేష్, కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంచాలని వినతి

చౌటుప్పల్ : 'గృహలక్ష్మి' దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, నాయకులు ఐలయ్య, వెంకటేష్, మధార్, రాజు ఉన్నారు.

మోత్కూరు : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పొడగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, సోమరాజు, మెతుకు అంజయ్య, కొంపెల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, గుండు లక్ష్మి, పల్లపు లత, బొంత నర్సయ్య, శ్రీగిరి జ్యోతి, లక్ష్మీశంకర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ గుగులోత్ దేశ్యానాయక్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, పెంటయ్య, తూటి వెంకటేశం, గోపాల్, లక్ష్మీత, తార్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పెంచాలని సీపీఎం, సీపీఐ మండల ర్యాకల శ్రీశైలం, అన్నెమైన వెంకటేష్‌లు బుధవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బ్రహ్మాచారి, పున్నమ్మ, లక్ష్మయ్య, భారతమ్మ, మంగమ్మ, శ్రీను, మల్లేష్, శివ, పద్మ అనసూయ, రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పెంచాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు తూంకుంట గణేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్‌గౌడ్‌తో కలసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మద్యం దుకాణాల టెండర్లకు నెల రోజుల గడువు ఇచ్చి గృహలక్ష్మి పథకానికి మాత్రం నాలుగు రోజులు గడువు ఇవ్వడం దారుణమన్నారు.

మోటకొండూర్: గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేటి బాలరాజు, గాజుల స్వామి, బీరకాయల పోషయ్య, బొట్ల ఎల్లయ్య, కట్ల శ్రీనివాస్ ఉన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



108వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట : సీఎం కేసీఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి కోసం నూతనంగా కొనుగోలు చేసిన 108, 102 వాహనాలను బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సిరిపురంలో రూ. 75లక్షలు, సర్నేనిగూడెం, ఆవాస గ్రామాల్లో రూ. 40లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సిరిపురంలో అసంపూర్తిగా ఉన్న పద్మశాలీ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సమ ప్రాధాన్యం ఇస్తూ దేశానికి దిక్సూచీగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం వెనుక మానవీయకోణం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరన్న, మండల వైద్యాధికారి అశ్విని కుమార్, సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, ధర్నె రాణి, ఎంపీటీసీలు బడుగు రమేష్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, మల్లెబోయిన శోభన్‌బాబు, బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, గ్రామశాఖల అధ్యక్షులు బండ శ్రీనివాస్‌రెడ్డి, నర్ర నర్సింహ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గున్నా రాజేందర్ రెడ్డి, వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : అందరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం క్విట్ ఇండియా ఉద్యమం సంస్మరణ దినోత్సవాన్ని బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గాంధీజీ శాంతి, అహింసా మార్గంలో సహాయ నిరాకరణ చేసి క్విట్ ఇండియా నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ సంస్థ రాష్ట్ర మహిళా కన్వీనర్లు నాగమణి, రాధిక, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబీ కృష్ణారావు, యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధులు గిరిధర్, వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



మోత్కూరు : సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మోత్కూరు: మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్, కార్యదర్శి వనం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర బుధవారం మోత్కూరు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మోత్కూరు మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, మమత, వేముల నాగరాజు, రాజు, శివ, సాయి, ఉదయ్, ఉదయ్, రాఖేష్, అక్షయ్ పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్, కార్యదర్శి వనం రాజు అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న సైకిల్ యాత్రకు స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సమరభేరి సైకిల్ యాత్ర బృందం సభ్యులు మమత, నాగరాజు, రాజు, శివసాయి, ఉదయ్, రాకేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి



ధర్నా చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్రం ప్రభుత్వ తీసుకొచ్చిన నూతన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు ఎండీ ఇమ్రాన్, కూరపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మహా పడావ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే కార్పొరేట్ లకు ఉపయోగపడేవి లేబర్ కోడ్‌లు ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ పాషా, శోభన్ బాబు, గొరిగే సోములు, శ్రీనివాస్,మంచాల మధు , రాధారపు మల్లేష్, పొట్ట యాదమ్మ చెక్క వెంకటేశం, ఈర్లపల్లి ముత్యాలు, వెంకటేశం, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు చదువుకు దూరం కావొద్దు



మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : పేద విద్యార్థులు చదువుకు దూరం కావొద్దని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆయన తల్లిదండ్రులు సుశీల నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయిలో నిలిచి కళాశాల పేరు నిలబెట్టాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్ చింతలపణి సునీతశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, వెంకస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, లోకేష్, అధ్యాపకులు సత్యనారాయణ, సరిత నవనీత తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

భువనగిరి : గుర్తుతెలియని వృద్ధురాలు మృతిచెందింది. ఈ ఘటన భువనగిరిలో బుధవారం జరిగింది. పట్టణంలోని వినాయక చౌరస్తా సమీపంలో ప్రధాన రహదారి పక్కన గుర్తుతెలియని వృద్ధురాలు మృత దేహం పడి ఉంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. సుమారు 72 నుంచి 75 సంవత్సరాల వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎండీ ఇస్మాయిల్‌కు నివాళి

భువనగిరి : ఇటీవల మృతి చెందిన భువనగిరి సీనియర్ న్యాయవాది, ఐలు జిల్లా కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ సంతాప సభను బుధవారం భువనగిరి కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి మారుతిదేవి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు మురళీమోహన్, దశరథ రామయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, ఉపాధ్యక్షుడు కుక్కదువ్వ సోమయ్య, కేశవరెడ్డి, నరసింహ, బాబురావు, స్వామి, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, రవి, రావుల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తుల వెల్లువ



భువనగిరి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట దరఖాస్తుదారులు



చౌటుప్పల్ : తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుదారుల రద్దీ

సాక్షినెట్‌వర్క్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో బారులు దీరారు. దరఖాస్తుకు తక్కువ సమయం ఉండడంతో ఆదాయం, కుల ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు బుధవారం మండల కేంద్రాల్లోని మీ సేవ కేంద్రాలు, జిరాక్స్ సెంటర్ల బాట పట్టారు. యాదగిరిగుట్ట మండలంలో గృహలక్ష్మికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు, మీసేవ నిర్వాహకులు రెండురకాలవి ఇస్తుండడంతో ఏ దరఖాసు ఫారం తీసుకోవాలో తెలియక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మో త్కూరు మండలంలో సుమారు 187 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. బొమ్మలరామారంలో 581 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆలేరు మున్సిపాలిటీలో 107 దరఖాస్తులు రాగా, తహసీల్దార్ కార్యాలయంలో 315 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



భువనగిరిటౌన్ : స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



ఆలేరురూరల్ : జెండా ఎగురవేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహార్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు ,వినయ్ , వరుణ్ ,వాసుదేవ ,బాలస్వామి ,నవీన్ ,శ్రీలత ,చందు ,మజ్హాహార్ ,దర్గాయి హరిప్రసాద్ ,మంగ ప్రవీణ్ ,బాలు ,లక్ష్మి ,శిరీష ,స్వాతి ,మానస తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు నందరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కలకుంట్ల లోకేష్, సంపత్, బీసా కిరణ్, శివనాయక్, రాజశేఖర్, ప్రభాకర్, వెంకటస్వామి, భాస్కర్, మధు, నవీన్, నరేష్, రాహుల్, విక్రమ్, ప్రశాంత్, సాయికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెగాని కిరణ్ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు యాస సుభాష్‌రెడ్డి, చిత్తార్ల అనిల్, మహేష్, భరత్, గడ్డం భాష తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ మహేష్, కొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, వంగపల్లి మహేందర్, కాంబోజు నాగరాజు, అనంతుల నవీన్‌రెడ్డి, బుగ్గ శ్రీనివాస్, వట్టిపల్లి మధు, సంగు శేఖర్ ఉన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవనం ప్రాంగణంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌ఖన్నా, మాదగోని శేఖర్, గౌస్‌ఖాన్, రమేష్, రాంబాబు, మహేష్,సాయి, చెరుకు లింగస్వామి, రమేష్, గౌతమ్, నవీన్, సందీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి

మోత్కూరు : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు కారుపోతుల వెంకన్న ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్రెపాటి యుగేందర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, జినుకల కనకయ్య, గడ్డం లక్ష్మయ్య, అవిశెట్టి కిరణ్, ఎం.డి.సమీర్, నిమ్మల శ్రీనివాస్, బుషిపాక రమేష్, మెంట సురేష్, సందీప్, సైదులు, మధు, రాహుల్, సోమరాజ్, రాజేష్, బందెల రవి, పట్వారి అంజయ్య, గుండా రాములు పాల్గొన్నారు.

రాజకీయ సన్యాసానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆధారాలుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన బీర్ల అయిలయ్య వెంటనే రాజకీయ సన్యాసానికి సిద్ధం కావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య సవాల్ విసిరారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి అయిలయ్యది కాదన్నారు. దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే సునీత అవినీతి చేస్తే నిరుపించాలన్నారు. బీర్ల అయిలయ్య అవినీతిపై ఎక్కడైన చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల బీఆర్ఎస్ సర్పంచ్ దళిత బంధు డబ్బులు తీసుకున్నట్లు నిరూపితమైతే పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, సర్పంచ్ తెల్జీరి శ్రీశైలం, మిట్ట వెంకటయ్యగౌడ్, పాపట్ల నరహరి, కవిడే మహేందర్, ముక్కెర్ల సతీష్‌యాదవ్, అన్వర్, అనిల్‌గౌడ్, అయిలయ్య, యాకూబ్, నర్సింహ, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామ సభల్లో ఎంపిక చేయాలి

వలిగొండ : గృహలక్ష్మి పథకంలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం వలిగొండలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం మూడు రోజులే సమయం ఇచ్చిందని, ఈనెలాఖరుకు గడువు పెంచాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లోని లింక్ రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాల్ రాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, మొగిలిపాక గోపాల్, చీరిక శ్రీశైలం రెడ్డి, తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రామారం గ్రామానికి చెందిన కొత్తోజు సత్యనారాయణ, వెంకటరామాచార్యులు వారి తండ్రి కొత్తోజు చంద్రయ్య జ్ఞాపకార్థం బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్‌కు మైక్ సెట్ బహూకరించారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

సంస్థాన్ నారాయణపురం: అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆధికా రి జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై శాఖల వారీగా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ రాములు, ఏపీఓ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని గణేష్‌నగర్‌లో రూ. 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, 1వ వార్డు కౌన్సిలర్ చింతలపణి సునీతాశ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘు భూపతి, బూల్యారాణి, అనిల్, శంకర్, ఎండీ బాబ, నరేందర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన

రాజాపేట : యాదగిరిగుట్ట – రాజాపేట మీదుగా సింగారం వరకు ప్రారంభమైన బీటీరోడ్డు పనులను బుధవారం ఆర్‌ఎండ్‌బీ డీఈ బీల్యా నాయక్, ఏఈ భరత్ పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని 8వ వార్డుకు చెందిన తంతరపల్లి లక్ష్మమ్మ, తంతరపల్లి నర్సింహ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఒక్కొక్కరి రూ.10వేల చొప్పున అందించిన ఆర్థికసాయాన్ని బుధవారం కౌన్సిలర్ సామల మల్లారెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కొమిరెల్లి బాల్‌రెడ్డి, బండి మహేశ్‌గౌడ్, తంతరపల్లి శ్రీనివాస్, సామల రాజిరెడ్డి, బాలరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జాతీయ మానవహక్కుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి పరమేశ్వర్ అన్నారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు 34 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్మికులు ఉన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 14న నిర్వహించనున్న విశ్వరూప మహాసభ సన్నహాక సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందేల కార్తీక్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ డిగ్రీ కళాశాలలో ఎంఎస్ఎఫ్ జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నల్ల బాలరాజు, చంద్రస్వామి, మంద శంకర్, ఇటుకల దేవేందర్, బూడిద జానీ, వేణు ప్రసాద్ పాల్గొన్నారు.

యాదవ యువజన సంఘం మండల కమిటీ ఎన్నిక

రామన్నపేట : అఖిలభారత యాదవ యువజన సంఘం మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుమ్మల శేఖర్, ప్రధానకార్యదర్శులుగా జినుకల స్వామి, కన్నెబోయిన రాజలింగం ఉపాధ్యక్షులుగా అగు సత్యనారాయణ, రేపాక లింగస్వామి, సహాయ కార్యదర్శులుగా జంగిలి సత్యనారాయణ, గోర్ల నరేష్, అధికారప్రతినిధిగా నీల ఆంజనేయులు కోశాధికారిగా ముక్కాముల రమేష్, సభ్యులుగా పాండు, జింకల రాజేందర్, ఆవుల శ్రీనివాస్, నీల లింగస్వామి, సంకటి విష్ణు, బుర్ర సైదులు, కడారి ధనకొండ, మెట్టు మధు, లొడంగి నరేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం మండల అధ్యక్షుడు తిరుగుడు మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక జిల్లా కార్యదర్శిగా రాజయ్య

ఆత్మకూరు(ఎం): జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన అంబటి రాజయ్య ఎన్నికయ్యారు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాడ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లెపల్లి అక్షిత ఉత్తర్వులు జారీ చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో మహేష్, కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మహేష్ బాబు జన్మదిన వేడుకలను సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ పిట్టల బాలరాజ్, జిల్లా అధ్యక్షులు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమేష్ కోటి, సురుపంగ చందు, నాగేల్లి విగ్నేష్ రెడ్డి, విజయ్, రామకృష్ణంరాజు, ఎండి. జానీ, వల్లపు అశోక్ పాల్గొన్నారు.

తల్లి ఆశీస్సులు తీసుకున్న చల్లమల్ల

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర చేపట్టేందుకు వెళ్తున్న ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి బుధవారం మండలంలోని మల్లారెడ్డిగూడెంలోని తల్లి సుగుణమ్మ వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్థానిక శివాలయంలో గ్రామస్తులతో కలిసి పూజలు చేశారు.